:: “ శ్రీమద్భగవద్గీత ” – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 26.11.2020 ::

01. పల్లవి : నవనీతచోర నమో నమో ।
నవ మహిమార్ణవ నమో నమో ॥ ॥ నవనీత ॥

02. చరణం : హరి నారాయణ కేశవాచ్యుత శ్రీకృష్ణ ।
నరసింహ వామన నమో నమో ।
మురహర పద్మనాభ ముకుంద గోవింద ।
నర నారాయణ రూప నమో నమో ॥ ॥ నవనీత ॥

03. చరణం : వైకుంఠ రుక్మిణీ వల్లభ చక్రధర ।
నాకేశవందిత నమో నమో ।
శ్రీకర గుణనిధి శ్రీ వేంకటేశ్వర ।
నాకజననుత నమో నమో ॥ ॥ నవనీత ॥

- - -